కొమురవెల్లి మల్లన్న సన్నిధిలో పటిష్టమైన బందోబస్తు

-సిద్ధిపేట సిపి డా॥అనురాధ

కొమురవెల్లి, మార్చి 23, ప్రభాతవార్త:

మండలకేంద్రంలోని శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలో భాగంగా చివరి ఆదివారం అగ్నిగుండాల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిద్ధిపేట సిపి డాక్టర్ అనురాధ తెలిపారు. బందోబస్తును 3సెక్టార్లుగా విభజించినట్లు తెలిపారు. స్వామివారి సన్నిధికి వేలాదిగా తరలి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తుల సౌకర్యర్థం కంట్రోల్ రూంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెద్దతోట బావి వద్ద పెద్దపట్నం సందర్భంగా సిపి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 80 సిసి కెమెరాలతో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అడిషనల్ డిసిపి 1, ఎసిపిలు 4, సిఐలు 13, ఎస్ఐలు 30, మొత్తం 270మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసుల సలహాలు, సూచనలు పాటించి ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకొని వెళ్లాలన్నారు.

దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

-ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

-గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు జైపాల్‌నాయక్

పుల్‌కల్, మార్చి 23, ప్రభాతవార్త:

బిఆర్ఎస్ నేత, జోగిపేట ఏఎంసి మాజీ చైర్మన్ పల్లె సంజీవయ్యపై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసును నమోదు చేసి కఠినంగా శిక్షించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్‌నాయక్ ఒకప్రకటనలో డిమాండ్ చేశారు. సినీ నిర్మాత మేడికొండ వెంకట మురళీకృష్ణ మండలంలోని గొంగ్లూరు గ్రామంలో రైతుల భూములను కబ్జా చేస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. మురళీకృష్ణ అనుచరులు సంజీవయ్య, ఆయన సోదరుడి కుమారుడు క్రాంతిల కళ్లలో కారంచల్లి మారణాయుధాలతో దాడిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మండిపడ్డారు. సంజీవయ్య పై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని జైపాల్‌నాయక్ డిమాండ్ చేశారు.

ప్రజలకు తాగునీటి సమస్య రానీయవద్దు

-రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్‌రూరల్, మార్చి 24, ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని ప్రజలకు వేసవిలో తాగునీటి సమస్య రావొద్దని రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు ఆదేశించారు. ఆదివారం పట్టణంలో సమీకృత భవన కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్షా సమావేశంనిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్‌నియోజకవర్గం మూడు జిల్లాల్లో ఉన్నందున అధికారులు అందరూ సమన్వయంచేసుకుంటూ పనులుచేయాలని ప్రధానంగా తాగునీటిసమస్యపై అధికారులు దృష్టిసారించాలన్నారు.ప్రజలకు ఎలాంటిసమస్యవచ్చినావెంటనే స్పందించాలని అధికారులతో కానిపనులు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామాలలో ప్రజలు ఇబ్బందులుపడితేదానికి అధికారులేబాధ్యతవహించాల్సి వస్తుందన్నారు. త్రాగునీటిసమస్య ఉన్న గ్రామాలగురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎల్కతుర్తి మండలం ధామర గ్రామంలో ప్రజలు నీటికి ఇబ్బందులు పడుతున్నారనితెలుసుకున్న మంత్రితక్షణమే 20లక్షలుమంజూరుచేశారు. చిగురుమామిడి మండలం నవాబుపేట వాగులో ఉన్న బావినుండి పైప్‌లైన్‌కోసం నిధులు మంజూరుచేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ వచ్చే ఉగాదినుండి రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీచేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈరేషన్‌పంపిణీలో దొడ్డుబియ్యం కలిపే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నూతన రేషన్‌కార్డుల కోసం దరఖాస్తుచేసుకున్నవారిలో అర్హులను గుర్తించి ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వంతీసుకొచ్చిన రాజీవ్‌యువవికాసం గురించి యువతకు అవగాహన కల్పించాలన్నారు. సమీక్షాసమావేశంలో సిద్ధిపేట, హన్మకొండ, కరీంనగర్‌ల అడిషనల్ కలెక్టర్లు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, స్థానిక ఆర్డీవో రాం మూర్తి, తహసీల్దార్ రవిందర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య,ఎస్సి కార్పొరేషన్‌సిద్ధిపేట ఈడి రామాచారితోపాటు అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

గౌడన్నలను కాపాడుకుంటాం...

రాష్ట్రంలో గౌడన్నలను ప్రభుత్వంకాపాడుకుంటుందని రాష్ట్రరవాణా,బిసిసంక్షేమశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని తిరుమల గార్డెన్‌లో ఏర్పాటుచేసిన రెండవవిడత కాటమయ్య రక్షణ కవచాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా శిక్షణ ఇచ్చిన 500లమందికి అందజేశారు. గీత కార్మికులకు ఈసేఫ్టీకిట్లు రక్షణకవచాలు అని ఇవి ధరించిన తరువాతనే చెట్టు ఎక్కాలని సూచించారు. వచ్చేవర్షాకాలంలో రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల తాటి,ఈతమొక్కలపెంపకం జరుగుతుందని ప్రతిగ్రామంలో చెరువు కట్టలు ప్రభుత్వ స్థలంలో ఈచెట్లు పెట్టనున్నట్లు వివరించారు. ఫారెస్ట్, ఎక్సైజ్, పంచాయతీరాజ్ అధికారులు ఈమొక్కల పెంపకానికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, గీతా కార్పొరేషన్ ఎండి ఉదయ్‌తోపాటు హుస్నాబాద్ మార్కెట్‌కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు తదితరులు ఉన్నారు.

బస్టాండ్‌ల ఆధునీకరణపై పటిష్ట చర్యలు

-మహాలక్ష్మీ పథకం సమర్థవంతమైన అమలుపై మహిళలనుండి సానుకూల స్పందన

-మెదక్‌నుంచి రామాయంపేటవరకు సైకిల్‌పై కలెక్టర్ రాహుల్‌రాజ్ పర్యటన

-బస్సులో ప్రయాణించి మహాలక్ష్మీపథకం అమలుతీరు పరిశీలన

సంగారెడ్డి బ్యూరో, మార్చి 23, ప్రభాతవార్త:

మెదక్,రామాయంపేట బస్టాండ్‌ల ఆధునీకరణపై పటిష్టచర్యలుచేపట్టాలని జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలోభాగంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మెదక్ నుండి రామాయంపేట బస్టాండ్ వరకు సైకిల్‌పైవెళ్లి రామయంపేట బస్టాండ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అక్కడి నుండి తిరుగు ప్రయాణంలో ఆర్టీసీ బస్సులో మెదక్‌కు చేరుకున్నారు. రామాయంపేట బస్టాండ్‌లో త్రాగునీరు, ప్రయాణికులు సేదతీరేందుకు బస్టాండ్‌లో ఉన్న బెంచీలు, ఇతరవసతులను పరిశీలించారు. శుభ్రతకు సంబంధించి ఆర్టీసీ డిఎంకు పలు సూచన చేశారు. అనంతరం రామాయంపేట టూ మెదక్ ఆర్టీసీబస్సులో కలెక్టర్‌దంపతులు ప్రయాణిస్తూ మహాలక్ష్మీపథకం గురించి మహిళలనడిగి ఆరాతీశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ అభివృద్ధిపై శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్‌రావు అహర్నిశలు కృషిచేస్తున్నారని, వారిసహకారంతో ఆర్టీసీబస్టాండ్‌లను ఆధునీకరించి మెరుగైనసౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతోముందుకుపోతున్నామని చెప్పారు.అందులో భాగంగానే మెదక్, రామాయంపేట బస్టాండ్‌లను సందర్శించడం జరిగిందన్నారు. మహిళాసాధికారతే లక్ష్యంగా మహిళలకు ఆర్టీసీ మహాలక్ష్మీపథకం సత్ఫలితాలదిశగా ముందుకుపోతుందని, సరిపడా బస్సులు ప్రయాణికులకు కేటాయించి ఇబ్బందులుతలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మహిళాశక్తి ద్వారా మహిళా సంఘాలకే స్వయంగా బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి అద్దెకి తిప్పిన ఎడల వారి ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహదంచేసినవాళ్ళవుతామనిచెప్పారు.బస్టాండ్‌లో తాగునీరు,పరిశుభ్రత, ప్రయాణికులకు సౌకర్యాలు బాగున్నాయని చెప్పారు. ఇంకామెరుగైన సౌకర్యాలపై దృష్టిసారిస్తామని అన్నారు. మెదక్‌బస్టాండ్‌లో అదనపు ప్లాట్‌ఫామ్స్ ఏర్పాటుచేసేదిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నూతన బస్సులు మెదక్ జిల్లాకు మంజూరయ్యే విధంగా నివేదికలు పంపించామని చెప్పారు. ప్రభుత్వం ఆర్టీసీని అభివృద్ధిచేసేదిశగా సానుకూలధోరణితో వ్యవహరిస్తుందని వివరించారు. మహిళాప్రయాణికులకు ఎక్కువ బస్సులు కేటాయించి వారి ప్రయాణానికి ఎటువంటి ఇబ్బందులులేకుండా మహాలక్ష్మీపథకాన్ని సమర్థవంతంగా అమలుచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం సురేఖ, సంబంధిత ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపికి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధ్యక్షులు

నర్సాపూర్, మార్చి 23, ప్రభాతవార్త:

మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు జన్మదినవేడుకలను హైదరాబాదులోని తనస్వగృహంలో ఘనంగానిర్వహించారు. బిజెపి మెదక్‌జిల్లాఅధ్యక్షులు వాల్దాస్‌మల్లేస్‌గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ బిజెపినాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలోతరలివెళ్లారు. ఈమేరకు బిజెపిజిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్ ఎంపిరఘునందన్‌రావుకు బొకేనందించి శాలువాలతోసత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి ఓబిసి రాష్ట్రనాయకులు పెద్ద రమేష్‌గౌడ్,మాజీకౌన్సిలర్‌లు గోడ రాజేందర్,బుచ్చేష్‌యాదవ్, బిజెపిమండల అధ్యక్షులు నీలి నాగేశ్, నాయకులు బాదె బాల్‌రాజు, సంగసాని రాజు, సదానందం బబ్బూరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ఎంపి రఘునందన్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న బిజెపి నాయకులు

పట్టాలెక్కని ప్రభుత్వ పథకాలు

సంగారెడ్డి బ్యూరో, మార్చి 21, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 15 నెలల అవుతున్నా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంపట్ల ప్రజల్లో తీవ్రనిరాశలు నెలకొన్నాయి! ఆరు గ్యారంటీలతోనే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని గడువులోగా అమలు చేయడంలో విఫలమైందని ప్రజలు ఆరోపిస్తున్నారు. 6గ్యారంటీల అమలుతోపాటు మరికొన్ని హామీలను గుర్తించారు. వీటిని వందరోజుల్లో అమలుచేస్తామంటూ గడువు విధించుకున్నారు. ఇంటింటా తిరిగి హామీలు ఇచ్చారు... ఆహామీలను నమ్మిన ప్రజలు గత పదిసంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీని కాదని కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 15 నెలలు పూర్తయినా హామీలు అమలు చేయకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల కోసం పల్లెల్లోని ప్రజలు గత 15 నెలలుగా ఎదురుచూస్తున్నారు.

అటకెక్కిన ఆరు గ్యారెంటీలు...

గత నవంబర్‌లో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చింది.. కాని ప్రస్తుతం ఆరు గ్యారెంటీలలో ఒకగ్యారెంటీలోని మహిళలకు ఉచితబస్సుప్రయాణం. పూర్తిస్థాయిలో అమలవుతున్నది. ఇక 200యూనిట్ల వరకు ఉచితవిద్యుత్తు, 500రూపాయలకు గ్యాస్‌సిలిండర్ పాక్షికంగా అమలవుతుంది.. గ్యారంటీలలో ప్రధానమైన పథకాలే పెండింగ్లో ఉన్నాయి.. అందులో ముఖ్యంగా గత ప్రభుత్వం 200 ఉన్న వృద్ధాప్యపెన్షన్‌ను ఆసరాపెన్షన్ ద్వారా 2000కు పెంచింది.. ఈ పథకానికి కౌంటర్ కాంగ్రెస్ పార్టీ మేము అధికారంలోకి వస్తే గత ప్రభుత్వం ఇంటిలో ఒక్కరికే పెన్షన్ ఇచ్చారని చేయూతపథకం ద్వారా ప్రతి అవ్వతాతలకు నెలకు 4000 రూపాయలు జనవరినుండే ఇస్తామని చెప్పినమాటలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 4000 వస్తాయని వృద్ధులకు దివ్యాంగులకు ఇప్పటివరకు చేయూత అందడం లేదు. ఇక మహాలక్ష్మిపథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ.2500 వారి ఖాతాలో వేస్తామని ఇంతవరకు అమలు చేయడం లేదు.. అలాగే యువవికాసం ద్వారా ప్రతి విద్యార్థికి ఐదులక్షల విద్య భరోసా కార్డుతో పాటు ప్రతి విద్యార్థినికి స్కూటీ కొనిస్తానని కూడా హామీ ఇచ్చింది ఇంతవరకు ఆ ఊసేలేదు. రైతు భరోసా అమలు చేయడంలో రైతు రుణమాఫీ చేయడంలో కూడా ప్రభుత్వం విమర్శలను ఎదుర్కొంది. కళ్యాణలక్ష్మిపథకం ద్వారా జాడలేని తులం బంగారం. గత ప్రభుత్వంలో మాజీముఖ్యమంత్రి కెసిఆర్ తన మానసపుత్రిక అని చెప్పుకుంటున్న కల్యాణలక్ష్మిపథకం ద్వారా పెళ్లయిన అమ్మాయికి లక్షరూపాయలు వధువు తల్లి అకౌంట్లో వేసేవారు... కానీ కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోకి వస్తే పెళ్లి అయిన మరుక్షణమే లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని ప్రతి ప్రచారవేదిక మీద హామీ ఇచ్చారు. గత 15నెలలుగా ఎన్నో. వివాహాలు జరుగుతున్ని తులం బంగారం గురించి కానీ, కళ్యాణలక్ష్మిపథకం పైగాని ముఖ్యమంత్రి కాని, రాష్ట్రమంత్రులు కాని, స్పష్టత ఇవ్వడంలేదు.

ఆశాల ముందస్తు అరెస్టులు

ఆశాలను పోలీసులు ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

చిన్నశంకరంపేట, మార్చి 23, ప్రభాతవార్త:

ఆశాలను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం అన్యాయమని ఆశావర్కర్ల మండలాధ్యక్షురాలు దేవమ్మ అన్నారు. భాగ్యనగరంలో కమిషనరేట్ వద్ద సోమవారం జరిగే ఆశాల ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా ఆశాకార్యకర్తలను పోలీసులు ఆదివారం ముందస్తు అరెస్టు చేశారు. ఆశావర్కర్ల మండలాధ్యక్షురాలు దేవమ్మ మాట్లాడుతూ అరెస్టులతో హక్కులను కాలరాయలేరని అన్నారు. ఆశావర్కర్ల హక్కులసాధన కోసం నిరంతం పోరాటం చేస్తామని అన్నారు.

గ్రామపాలన అధికారులుగా రెవెన్యూ సిబ్బంది సేవలు

పటాన్‌చెరు, మార్చి 23, ప్రభాతవార్త:

గ్రామరెవెన్యూవ్యవస్థ పునరుద్ధరణలోభాగంగా గ్రామస్థాయిలో మెరుగైన పరిపాలన అందించుటకుగాను ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు రెవెన్యూ సిబ్బంది ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10954 గ్రామపాలన ఆఫీసర్(జిపిఓ) పోస్టులు క్రియేట్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం జి.ఓ.ఎంఎస్.నెంబర్.41 విడుదల చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నాము. రెవెన్యూశాఖలో పేరుకుపోయిన ఒక్కొక్క సమస్యను పరిష్కరించాలని, ప్రజల అభిప్రాయం మేరకు గ్రామపాలన ఆఫీసర్(జిపిఓ)గా సేవలను అందించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రకటించింది. దీనికిగాను బొల్లారం మున్సిపల్ కార్యాయంలో పూర్వ విఆర్ఓలు విఆర్ఎలు సంబరాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ విఆర్ఓ, జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, దుర్గాప్రసాద్, విజయ్‌కుమార్, పాండు, మల్లేశం, సుమిత్ర, సమీర్, అనిత తదితరులు పాల్గొన్నారు.

పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

-ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు

రైతులతో మాట్లాడుతున్న హరీష్‌రావు

సిద్ధిపేట రూరల్, మార్చి 23, ప్రభాతవార్త:

వడగండ్ల వానతో పంటలకు నష్టం జరిగిందని పంటలు నష్టపోయినరైతులను వెంటనే ఆదుకోవాలని సిద్ధిపేటఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.నారాయణరావుపేటమండలం లక్ష్మీదేవిపల్లిగ్రామంలో ఆదివారం వడగండ్లవానకు నష్టపోయిన వరి తదితరపంటలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.2లక్షల రుణమాఫీ చేస్తానని కాంగ్రెస్‌ప్రభుత్వం రైతులనుమోసంచేసిందన్నారు. వానాకాలం,యాసంగి రైతుబంధు రూ.15వేలు వెంటనే విడుదలచేయాలన్నారు. కాలంతెచ్చిన కరువు కాదు కాంగ్రెస్‌ప్రభుత్వం తెచ్చిన కరువు అన్నారు. వడగండ్లవానతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టంవివరాలను సేకరించాలన్నారు. ఆయనవెంట బిఆర్ఎస్ నాయకులు, రైతులు ఉన్నారు.

పలు కార్యక్రమాలలో పాల్గొన్న హరీష్‌రావు...

అంతకుముందు రూరల్‌మండలం ఇంద్రగూడెం రాఘవాపూర్ గ్రామంలో జరిగిన బీరప్ప ఉత్సవాల్లో పాల్గొన్నారు. అలాగే తోర్నాలగ్రామంలో అమరవీరుల స్తూపం, గ్రామ స్వాగతతోరణానికి భూమిపూజచేశారు. అలాగే సిద్ధిపేట పట్టణంలోని పెద్దమ్మ, రేణుక ఎల్లమ్మ అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలుచేశారు. అమ్మవార్ల ఆశీస్సులు అందరిపై ఉండాలన్నారు. పెద్దమ్మ, రేణుక ఎల్లమ్మ దీవెనలతో అన్నింటా శుభం జరగాలన్నారు.

జాబ్‌మేళాలను సద్వినియోగం చేసుకోవాలి...

జాబ్‌మేళాలను సద్వినియోగం చేసుకోవాలని సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో ఆదివారం నిర్వహించిన మహిళాజాబ్ మేళాలో ఆయనపాల్గొని మాట్లాడారు. టాటా,బిర్లావంటి పెద్ద బిలియనీర్లు చిన్నచిన్న జాబ్‌లతోనే జీవితం ప్రారంభించారని తెలిపారు. ఉద్యోగం మీలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని, ఇది మీకు జీవితంలో మొదటి అడుగుమాత్రమేనని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ ఉద్యోగాలు భర్తీచేస్తామని గొప్పలుచెప్పి అధికారంలోకిరాగానే మొండిచేయి చూపుతుందన్నారు.సిఎంని నమ్మితే అన్ని ఎగవేతలేనని ప్రజలకు తెలిసిపోయిందన్నారు. కార్యక్రమంలో నిరుద్యోగ మహిళలు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్న కెసిఆర్

-మళ్ళీ అధికారంలోకి వస్తామనడం హాస్యాస్పదం

-కెసిఆర్‌పై నర్సారెడ్డి పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు

-మంత్రి పొన్నం ప్రభాకర్

గజ్వేల్, మార్చి 23, ప్రభాతవార్త:

మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుపై మాజీ ఎమ్మెల్యే నర్సా రెడ్డి చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని బిసిసంక్షేమ, రోడ్డురవాణాశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం తూంకుంట నర్సా రెడ్డిచేపట్టిన పోరుబాట పాదయాత్రలోపాల్గొని నర్సా రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే గతకెసిఆర్‌ప్రభుత్వం అమలుచేసిన వివిధ సంక్షేమపథకాల, శాఖల అవినీతిపై దృష్టి పెట్టినట్లు స్పష్టంచేశారు. చట్టం తనపనితాను చేసుకుంటూ పోతుందని, తప్పుచేస్తే ఎవరైనా బాధ్యులు కావాల్సిదేనని అన్నారు. రాష్ట్రాన్ని దివాలా తీయించి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించడం తగదని హితవుపలికారు. కెసిఆర్ మళ్ళీ అధికారంలోకి వస్తామని అనడం కార్యకర్తలను భ్రమలో ముంచడమేనని ఎద్దేవాచేశారు. కెసిఆర్ నియంతపాలననుండి ప్రజలకు విముక్తికలిగిందని, రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, మేధినిపూర్ శ్రీనివాస్‌రెడ్డి, వర్గల్ మోహన్, కనకయ్యగౌడ్, మైనార్టీ నాయకులు అజ్గర్, సందీప్‌రెడ్డి, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, జంగం రమేష్‌గౌడ్, భగవాన్‌రెడ్డి, సుఖేందర్‌రెడ్డి, దప్పు గణేష్, దాతర్‌పల్లి లక్ష్మణ్, నేత నాగరాజు, కొనమైన కన్నాయాదవ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

ఇఫ్తార్ విందులో హరీష్‌రావు

ఇఫ్తార్ విందులో పాల్గొన్న హరీష్‌రావు

సిద్ధిపేట రూరల్, మార్చి 23, ప్రభాతవార్త:

కాంగ్రెస్ సర్కారు ముస్లింల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని ఈద్గా మైదానంలో ఆదివారం రంజాన్ మాసంలోభాగంగా ముస్లింలకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏర్పాటుచేసిన మైనార్టీ గురుకుల పాఠశాలలను మోడల్‌స్కూళ్లలో విలీనంచేయాలని ప్రయత్నించడం సరికాదన్నారు. గతబిఆర్ఎస్ ముస్లింలకు ఆధికారికంగా ఇఫ్తార్‌విందు ఇచ్చిందని కాంగ్రెస్‌సర్కారు ఇఫ్తార్ విందును ఆధికారికంగా నిర్వహించడంలేదన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, ముస్లిం నాయకులు అత్తర్‌పటేల్, నయ్యర్ పటేల్, రాజనర్సు, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కొండం సంపత్‌రెడ్డి, మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.

ఏడు నూతన అంబులెన్స్‌లను అందజేసిన ఎంపి

ఎంపి రఘునందన్‌రావుని సన్మానిస్తున్న నాయకులు

మెదక్ అర్బన్, మార్చి 23 ప్రభాతవార్త:

మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు జన్మదినం సందర్భంగా ఆదివారం తన సొంతనిధులతో వారి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు ఏడు నూతన ఆంబులెన్సులు బహుమతిగా ఇవ్వడం జరిగింది. పేద ప్రజల ఆరోగ్యాలను కాపాడడాలని ఎంతోమంది పేదలకు ఈ అంబులెన్స్ ఉచితసేవలు ఉపయోగపడతాయని, పేదల కష్టాలను తెలిసిన నాయకుడిగా అంబులెన్స్‌లు అందజేయడం జరిగిందని అన్నారు.

గొంగ్లూర్‌లో యువకుడి కిడ్నాప్ హత్యాయత్నం

-సినీ నిర్మాత మేడికొండ అనుచరుల ఘాతుకం

-పోలీసుల అదుపులో 5గురు నిందితులు

-ఆటో, కత్తులు స్వాధీనం

పుల్‌కల్, మార్చి 23, ప్రభాతవార్త:

భూతగాదాలతో ఓయువకుడి కళ్లలో కారంచల్లి కిడ్నాప్ చేసి హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మండలపరిధిలోని గొంగ్లూర్‌గ్రామంలో శనివారంరాత్రి చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... గొంగ్లూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్‌నేత, జోగిపేట ఏఎంసి మాజీచైర్మన్ పల్లె సంజీవయ్యకు అదే గ్రామశివారులో సర్వేనంబర్794లో 6ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. సర్వేనంబర్794 పక్కన ప్రముఖ సినీనిర్మాత మేడికొండ వెంకటమురళీకృష్ణకు చెందిన వ్యవసాయభూమి ఉంది. పల్లె సంజీవయ్య తనకుచెందిన వ్యవసాయభూమిలోనుంచి ఎకరంన్నర (60గుంటలు) భూమిని హైద్రాబాద్‌కు చెందిన రియల్‌ఎస్టేట్ వ్యాపారులకు విక్రయించుకున్నాడు. వ్యవసాయభూమి పక్కనే ఉన్న సినీనిర్మాత భూమిని తనకే అమ్మాలని, లేకుంటే కబ్జా చేస్తామని సంజీవయ్యను బెదిరిస్తూ వస్తున్నాడు. శనివారం వ్యవసాయపొలం వద్ద సంజీవయ్య సోదరుడి బాలయ్య, కుమారుడు క్రాంతిలు ఉండగా సినీనిర్మాత అనుచరులు వారికళ్లలో కారంచల్లి కళ్లకు గంతలుకట్టి ఆటోలో కడ్నాప్‌చేసి సింగూర్‌ప్రాజెక్టువైపుకు తీసుకుపోయారు. తనకుమారుడిని కడ్నాప్ చేశారంటూ పల్లె సంజీవయ్య జోగిపేట సిఐ అనిల్‌కుమర్, ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్‌లకు సమాచారం అందించగా పోలీసులు స్పందించి సినిని నిర్మాత మురళీకృష్ణకు ఫోన్‌చేసి కిడ్నాప్‌చేసిన క్రాంతిని పోలీసుఠాణాకు తీసుకురావాలని ఆదేశించారు. పల్లె క్రాంతిని పోలీసుఠాణాకు కాకుండా గొంగ్లూర్ గ్రామానికి ఆటోలోతరలిస్తుండగా అప్పటికే పెద్దసంఖ్యలో గొంగ్లూరుగ్రామస్థులు ఆటోను అడ్డుకుని ఆటోను, దుండగులను పోలీసులకు అప్పగించారు. గొంగ్లూర్ గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. ఈమేరకు పుల్‌కల్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యా

పాండురంగయాదవ్‌కు నియామకపత్రాన్ని అందజేస్తున్న యుగంధర్‌గౌడ్

రైతుల ఆత్మహత్యలు నివారించాలి

బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ యుగంధర్‌గౌడ్

సైఫాబాద్, మార్చి 23 ప్రభాతవార్త: ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేసి రైతుల ఆత్మహత్యలను నివారించాలని బిసి పొలిటికల్ జెఎసి రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బిసి పొలిటికల్ జెఎసి రైతు విభాగాన్ని నూతనంగా ఏర్పాటు చేసి, దీనికి మక్తల్ నియోజకవర్గానికి చెందిన మారమోని పాండురంగ యాదవ్‌ను కన్వీనర్‌గా నియమించి ఆయన మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కోసం రైతులే రేటు నిర్ణయించుకునే అవకాశం కల్పించాలని, అప్పుడే రైతులకు ఆర్థిక అభివృద్ధి జరుగుతుందన్నారు. పంటల బీమా పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని, నాణ్యమైన ఎరువులు, విత్తనాలు పంపిణీ చేయాలని, అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరారు. పాండురంగయాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రైతు విభాగానికి కన్వీనర్‌గా నియమించిన యుగంధర్‌గౌడ్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా కమిటీలు వేసి రైతుల పక్షాన పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు, రైతులు గూడుషా, తిరుపతయ్య, వెంకటయ్య, రాజు, తిరుమలేశ్, శివ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పేద మహిళలకు చీరెలు పంపిణీ

సైఫాబాద్, మార్చి 23 ప్రభాతవార్త: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీకర్ సత్యసేవా సహకార సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం పేద మహిళలకు చీరెలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వెస్ట్ మారేడుపల్లి పోలీస్‌స్టేషన్ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ కోట పేరయ్య మాట్లాడుతూ పేద వృద్ధులను ఆదుకోవాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. గ్రామాలు వద్దలి పట్టణాలు, నగరాలకు వచ్చిన విద్యార్థులు, ఉద్యోగులు వృద్ధులైన తల్లిదండ్రులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడం మంచి కాదని చెప్పారు. చట్ట ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను చూసుకోవాల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు, న్యాయవాది నూతి శ్రీకర్‌శర్మ, సభ్యుడు మనిగండ్ల శ్రీనివాస్‌గుప్తా, సామాజిక కార్యకర్త జి.ఉదయమణి, ప్రముఖ విద్యావేత్త జి.వెంకటరామయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపి ఈటల సమక్షంలో బిజెపిలో చేరిన బస్తీ పెద్దలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఈటల రాజేందర్

కంటోన్మెంట్, మార్చి 23 ప్రభాతవార్త: బిజెపి కార్యకర్తలకు, నాయకులతో పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. శనివారం రాత్రి కంటోన్మెంట్ 3వ వార్డు మడ్‌పోర్ట్ అంబేద్కర్‌నగర్ హట్స్ ప్రాంతానికి దాదాపు 200 మంది కార్యకర్తలు, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్, బిజెపి అధికార ప్రతినిధి బి.ఎన్.శ్రీనివాస్ సంక్షమంలో బిజెపిలో చేరారు. వారికి ఎంపీ ఈటల రాజేందర్ కండువకప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్‌పోర్ట్ అంబేద్కర్‌నగర్ లో నివాసం ఉంటున్న బస్తీ వాసులకు ఇళ్ల పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. పార్టీలో చేరినవారిలో బస్తీనాయకులు అశోక్ సాంబ, మల్లికార్జున్, రంగప్ప, మహేశ్,నాగన్న, వెంకట్ రాములు, మాధవి, బుజ్జమ్మ పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : జంపన ప్రతాప్

భగత్ సింగ్‌కు నివాళులర్పిస్తున్న జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్,మార్చి 23 ప్రభాతవార్త: స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన భగత్‌సింగ్ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం బోయిన్‌పల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేశానికి భగత్‌సింగ్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో స్వామివివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, భాస్కర్‌రెడ్డి, సాయిబాబాయాదవ్ పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను నిర్వహించడం సంతోషంగా ఉంది

క్రికెట్ టోర్నమెంట్స్‌ను ప్రారంభిస్తున్న బానుక నర్మద, జంపన ప్రతాప్

కంటోన్మెంట్, మార్చి 23 ప్రభాతవార్త: నిత్యం ప్రజల మధ్య ఉంటూ పని ఒత్తిడిలో ఉండే పోలీసులు, మీడియా ప్రతినిధులు అందరూ ఒకే చోట చేరి ఉల్లాసంగా, ఉత్సాహంగా క్రికెట్ పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందని కంటోన్మెంట్ బోర్డు నామినెటెడ్ మెంబర్ బానుక నర్మద అన్నారు. ఆదివారం బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో కంటోన్మెంట్ మీడియా, బోయిన్‌పల్లి పోలీసుల క్రికెట్ టోర్నమెంట్స్‌ను ఆమె ప్రారంభించారు. ఈ పోటీల్లో బోయిన్‌పల్లి పోలీస్ జట్టు 15 ఓవర్లలో 96 పరుగులు చేసి విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

కంటోన్మెంట్, మార్చి 23 ప్రభాతవార్త: స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని మోండా డివిజన్‌లోని అదయ్యనగర్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం బ్రిటీషువారిపై తిరుగుబాటు చేసి అతి చిన్న వయసులో ఉరికొయ్యను ముద్దాడిన యోధుడు భగత్‌సింగ్ అన్నారు. ఆయన ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆకుల హరికృష్ణ, స్కైలాబ్ యాదవ్, నాగులు, రాములు, శ్రీకాంత్, ప్రమోద్, అమర్, శ్రీనాథ్, నిర్వాహకులు నరేన్, లోకేశ్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

32 ఏళ్లుగా తెలుగు నాట విరాజిల్లుతోన్న రసరంజని

తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి రమణాచారి

నాంపల్లి, మార్చి 23 ప్రభాతవార్త : రసరంజని పేరులోనే ఎంతో విశేషముందని, రసం భగవత్ స్వరూపమని, ఈ జగత్ యావత్ రసమయమని, రసాత్మకంగా వర్ణించబడిందని అలాంటి రసాన్ని పేరుగా ఈ రసరంజని సాంస్కృతిక సంస్థ 32 సంవత్సరాలుగా తెలుగు నాట విరాజిల్లుతోందని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు,సంస్థ అధ్యక్షుడు డా. కె.వి.రమణాచారి, ఉపాధ్యక్షుడు డా. డి.విజయభాస్కర్ అన్నారు. 1993 మార్చి 8న ప్రారంభింపబడి ఒక సాంస్కృతిక క్షేత్రంగా, కేంద్రంగా, సంస్థగా, వ్యవస్థగా ప్రముఖులు ఐపిఎస్ అధికారి హెచ్‌జె దొర, రంగస్థల ప్రముఖులు గరిమెళ్ల శ్రీరామమూర్తి, జె.వి.సోమయాజులు, రమణమూర్తి, దుగ్గిరాల సోమేశ్వరరావు, చాట్ల శ్రీరాములు తదితరుల సారథ్యంలో కొండంత అండగా నిలబడి సాంస్కృతిక, రంగస్థల రంగాలను, ఆయా కళాకారులు, ఔత్సాహిక ప్రేక్షకులను రంజింపజేస్తూ అవిశ్రాంతంగా అవిరళ కృషి.. సేవలు అందిస్తూ అశేష ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంటోందని రెడ్‌హిల్స్‌లోని డా. కె.వి.రమణాచారి కార్యాలయంలో ఆదివారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అన్నారు. ఈమేరకు సంస్థ కార్యవర్గ సభ్యులు డి.రామ కోటేశ్వరరావు, కార్యదర్శి కేతినేడి నటరాజ్, టి.అరుణ్‌కుమార్, పి.నారాయణస్వామి, వెంపటి రాధాకృష్ణ తదితరులతో కలిసి తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో 32వ వార్షికోత్సవం సందర్భంగా రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఈ నెల 25, 26, 27 మూడురోజులపాటు రాత్రి 6.30గంటల నుండి నిర్వహిస్తున్న రసరంజని నాటకోత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి. విజయభాస్కర్ నాటకోత్సవాల వివరాలను తెలుపుతూ మొదటిరోజు 25న కళాతపస్వి కోనేటి సుబ్బరాజు రచన దర్శకత్వంలో సుబ్బరాజు నాటక కళాపరిషత్ సమర్పణలో నర్తనశాల; 26న రసరంజని, హైదరాబాద్ సమర్పణలో కొడాలి గోపాలరావు రచన, మోహన సేనాపతి దర్శకత్వంలో ఛైర్మన్; చివరిరోజు 27న పిన్న మనేని మృత్యుంజయరావు రచన, ఆర్.వాసు దర్శకత్వంలో ధర్మోరక్షతి యువనాటకం ప్రదర్శింపబడతాయని పేర్కొన్నారు. రసరంజని వార్షికోత్సవాల్లో భాగంగా ప్రతీ సంవత్సరం అందిస్తున్న ప్రతిష్టాత్మకనరసరంజని రంగస్థల యువ పురస్కారం ఈ సంవత్సరం అజయ్ మంకెన పల్లికి అందజేస్తున్నట్లు వెల్లడించారు. చివరిగా రసరంజని నాటకరంగాన్ని మరింతగా ప్రోత్సహి చేందుకు ఏప్రిల్ నుండి ఆడియన్స్ క్లబ్‌ను ఏర్పాటుచేసి ప్రేక్షకుల సభ్యుల సంఖ్య పెంపుకు నిర్ణయించామని, పూర్తి వివరాలకు సంస్థ ఉపాధ్యక్షుడు డి.రామకోటేశ్వరరావును సంప్రదించవచ్చునని వివరించారు.

రసరంజని నాటకోత్సవాల ఆహ్వానపత్రికను ఆవిష్కరిస్తున్న విజయభాస్కర్, రామకోటేశ్వరరావు

భగత్ సింగ్‌కు నివాళులర్పించిన సిక్కులు

భగత్‌సింగ్‌కు ఘన నివాళి

సంజీవరెడ్డినగర్, మార్చి 23 ప్రభాతవార్త: అమీర్‌పేట డివిజన్‌లోని సత్యం థియేటం వద్ద భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి సిక్కులతో కలిసి మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అశోక్ యాదవ్, కూతురు నరసింహా, కట్ట బలరామ్, గురుద్వార్ కమిటీ ప్రెసిడెంట్ దర్శన్ సింగ్, సుమిత్ సింగ్, జగత్ సింగ్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

హైదర్షాకోట్‌లో...

భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా రక్తదానం చేస్తున్న బీజేవైఎం నాయకులు

నార్సింగి, మార్చి 23 ప్రభాతవార్త : దేశ స్వాతంత్ర్యం కోసి చిన్నతనంలోనే ప్రాణత్యాగం చేసిన భగత్‌సింగ్ నేటి యువతకు ఆదర్శ ప్రాయుడని కాంగ్రెస్ నాయకుడు హరీష్‌గౌడ్ పేర్కొన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతిని పురస్కరించుకొని హైదర్షాకోట్ భగత్‌సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. యువకులు, రాజకీయ నాయకులు, కాలనీ సంఘాల ప్రతినిధులు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తంను ఇచ్చారు. ఇక్కడ సేకరించిన రక్తంను తలసేమియా వ్యాధిగ్రస్థులకు అందజేయనున్నట్లు నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు చందు, రాముడు తదితరులు పాల్గొన్నారు.

కెపిఆర్ కాలనీ నూతన కార్యవర్గం

నార్సింగి, మార్చి 23 ప్రభాతవార్త : మణికొండ మున్సిపల్ పరిధిలోని కేపీఆర్ కాలనీ నూతన కార్యవర్గంను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గంగాధర్, ఉపాధ్యక్షులుగా శేషు, రాజశేఖర్, గణేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సింహరాజారెడ్డి, ఉపకార్యదర్శిలుగా లక్ష్మీనారాయణ, రాంబాబు, కోశాధికారిగా వేణు ఎంపికయ్యారు. నూతన కార్యవర్గంను మాజీ కౌన్సిలర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి, పుర ప్రముఖులు సిద్దప్ప, నరేష్, శ్రీరాములు, రవికాంత్‌రెడ్డి, రాజిరెడ్డి, రమణారెడ్డి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ కాలనీ సభ్యులందరూ ఎంతో నమ్మకం ఉంచి నన్ను అధ్యక్షుడిగా ఎంపిక చేసుకున్నారని, వారి నమ్మకంను మరింత పెంచుకునేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలు నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు.



నూతన పాలకవర్గ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

హన్మంత్‌రెడ్డికి సమస్యలుపరిష్కరించాలని కోరుతున్న వీరబాబుగౌడ్

అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోలన్ హన్మంత్ రెడ్డి

నిజాంపేట్, మార్చి 23, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 2 వార్డ్ జి.పి.ఆర్ లేఔట్ లో మౌలిక సదుపాలయాలు సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరబాబుగౌడ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సదరు కమీషనర్‌తో మాట్లాడి వీలైనంత త్వరలో సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. కమీషనర్‌తో మాట్లాడి మౌలిక వసతులు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, అంబరెడ్డి, రాకేష్ రెడ్డి కాలనీ వాసులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా

నిజాంపేట్, మార్చి 23, ప్రభాతవార్త : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ సప్తపది ఫంక్షన్ హాల్‌లో ఆర్య వైశ్య ఆఫీషల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజాంబాద్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, నిజాంపేట్ మాజీ డిప్యూటి మేయర్ ధనరాజ్ యాదవ్, కల్వకుర్తి సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పాల వెంకటేష్‌లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా వారు మహిళలకు శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ఆఫీషల్స్, ప్రొఫెషనల్స్ స్టేట్ ప్రెసిడెంట్ శిల్ప వందనపు, ప్రెసిడెంట్ శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కట్ట రవి, మేడ్చల్ జిల్లా వైశ్య మహిళా విభాగం ప్రెసిడెంట్ కవిత, ఐవిఎఫ్ ప్రెసిడెంట్ నవీన్ కుమార్, స్టేట్ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య ఆఫీషల్స్, ప్రొఫెషనల్స్ సభ్యులు సౌమ్య, మోనిక, సురేష్, వినయ్, మహిళలు పాల్గొన్నారు.

ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా 'షహీద్ దివాస్ ర్యాలీ'

సైఫాబాద్, మార్చి 23 ప్రభాతవార్త: ఎఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ 94వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం నగరంలో ఘనంగా జరిగింది. హిమాయత్‌నగర్‌లోని ఎఐటియుసి కార్యాలయం నుంచి రామ్‌కోఠిలోని భగత్‌సింగ్ విగ్రహం వరకు 'షహీద్ దివాస్ ర్యాలీ'ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఇ.టి.నర్సింహ్మా ముఖ్యఅతిథిగా పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఎఐవైఎఫ్ వివిధ ప్రాంత్రాలలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ రన్నర్స్, విన్నర్స్‌కు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌లకు షీల్డ్‌లను, నగదు బహుమతులను ఈ సందర్భంగా ఇటి నర్సింహ్మాతోపాటు, ఎఐవైఎఫ్ నాయకులు, ప్రజా నాట్యమండలి ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలిఉల్లాఖాద్రీ, కె.ధర్మేంద్ర, ఉపాధ్యక్షుడు నెర్లకంటి శ్రీకాంత్, నాయకులు సత్యప్రసాద్ పాల్గొన్నారు.

కొనుగోలు దారులతో పాతబస్తీ మార్కెట్లు రద్దీ

చార్మినార్,మార్చి 23 ప్రభాతవార్త : రంజాన్ పండుగ సమీపిస్తుండటంతో హైదరాబాద్ పాత నగరంలోని మార్కెట్లు కొనుగోలు దారులతో రద్దీగాఉంటున్నాయి. ఏప్రిల్ ఒకటవ తేదీన రంజాన్ పండుగ జరగనున్నందున ముస్లింలు పెద్దఎత్తున వస్త్రాలు, గాజులు, రెడిమెడీ దుస్తులతోపాటు పలు రకాల వస్తువులను ఖరీదు చేస్తున్నారు. చార్మినార్ పరిసర ప్రాంతాలలోని మార్కెట్లతో పాటు లాడ్‌బజార్, దివాన్‌దేవిడి, పటేల్ మార్కెట్, రికాబ్‌గంజ్, ఫత్తర్‌గట్టి, గుల్జాంహౌస్, మదీనా, శాలిబండ, మీర్‌చౌక్, కాలీకమాన్,చార్‌కమాన్‌తోపాటు పాతబస్తీలోన్ని అన్ని మార్కెట్లు కొనుగోలుదారులతో కిక్కిరిసి పోతున్నాయి. పాతనగరంలోని ఏ బస్తీలోని చూసిన రంజాన్ వాతావరణం కనిపిస్తున్నది. రంజాన్ ముస్లింలకు పెద్ద పండుగ కావటంతో తెల్లవారు జాము వరకు షాపులు తెరిచి ఉంటున్నాయి. చార్మినార్ నైట్ బజార్‌లో ముస్లింలు రంజాన్ పండుగకు సంబంధించిన సామానులు ఖరీదు చేస్తున్నారు. ప్రతిరోజు పాతబస్తీలోని షాపులలో కోట్లాది రూపాయల వ్యాపారాలు జరుగుతున్నాయి. వస్త్రాల వ్యాపారానికి ప్రసిద్ధి గాంచిన పటేల్ మార్కెట్, గాడ్‌గిఫ్ట్ మార్కెట్, ముంతాజ్ మార్కెట్, గోపాల మార్కెట్ రద్దీగా కనిపిస్తున్నాయి. అదే విధంగా చార్మినార్ సమీపంలోని లాడ్ బజార్ గాజుల దుకాణాలలో మహిళలు గాజులు ఖరీదు చేయటానికి తరలి వస్తున్నారు. చార్మినార్ సరిసర ప్రాంతాలలోని తోపుడు పండ్లపై పలు రకాల పండ్లు విక్రయిస్తున్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు పండ్లు ఎంతో ప్రీతితో తింటారు. పండ్ల ధరలు విపరీతంగా పెరిగినప్పటికి ప్రజలు కొనుగోలు చేస్తున్నారు. రంజాన్ పండుగ మరో వారంరోజులు ఉండటంతో ముస్లింలు వస్త్రాలు, రెడిమెడి దుస్తులు, గాజులు, షీర్ కుర్మా తయారు చేయటానికి ఉపయోగించే సరుకులు ఖరీదు చేస్తున్నారు. రంజాన్ మాసం సందర్భంగా హైదరాబాద్ పాతబస్తీలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధులలో దక్షిణ మండలం పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

చార్మినార్ పరిసర ప్రాంతాలలో కొనుగోలుదారులతో రద్దీగా ఉన్న చిత్రం



సమావేశంలో నూతనంగా నియమితులైన డివిజన్ కమిటీ సభ్యులు

సమిష్టిగా పనిచేస్తేనే పార్టీ మరింత బలోపేతం

బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్‌రెడ్డి

మెహిదీపట్నం, మార్చి 23, ప్రభాతవార్త : ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేస్తేనే పార్టీ మరింత బలోపేతం అవుతుందని బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్‌రెడ్డి అన్నారు. మెహిదీపట్నం డివిజన్ అంబాగార్డెన్‌లో ఆదివారం స్థానిక డివిజన్ అధ్యక్షుడు చింతల రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి లంకల దీపక్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందితేనే పార్టీకి ప్రయోజనం చేకూరుతుందని, ఆ దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు పార్టీ కార్యక్రమాలలో పాల్గొనడంతోపాటు నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు డాక్టర్ గౌతమ్‌రావు, సాయిసందీప్, రాహుల్‌చంద్ర, వి.భుజేందర్‌కుమార్, సుమంత్, బాబురావు, ధన్‌రాజ్, వేణుగోపాల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బహుజన పార్టీ నూతన కార్యవర్గం ఎంపిక

సైఫాబాద్, మార్చి 23 ప్రభాతవార్త: మహాత్మా జ్యోతిరావ్‌పూలే, డా. బి.ఆర్. అంబేద్కర్ ఆలోచన విధానంతో కాన్షిరామ్ కార్యాచరణతో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ 'బహుజన పార్టీ' ఆవిర్భవించింది. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ ప్రభంజన్‌యాదవ్ మాట్లాడుతూ ఆరు నెలల్లోగా రాష్ట్రంలో గ్రామ, మండల, జిల్లాలో పార్టీని పటిష్టం చేస్తామని, జనాభా దామాషా ప్రకారం మహిళలకు 50 శాతం సీట్లు ఎన్నికల్లో ఇస్తామన్నారు. తమకు శత్రువులు ఎవరూ లేరని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఉపాధ్యాక్షుడి డా.ఎన్‌పి రామస్వామి, ప్రధానన కార్యదర్శిగా వృద్ధిరాజు స్వర్ణలత, కోశాధికారిగా తాళ్లపల్లి శేఖర్‌గౌడ, సంయుక్త కార్యదర్శులుగా సత్యనారాయణ ప్రజాపతి, ఉగ్గం వెంకట్, శనిగరపు బాలకృష్ణ, అలాగే కార్యవర్గ సభ్యులు, సలహాదారులను నియమించారు.

తాడ్‌బండ్ చౌరస్తాలో చలివేంద్రం ప్రారంభం

కంటోన్మెంట్, మార్చి 23 ప్రభాతవార్త: మానవ సేవే మాధవ సేవ అనే స్ఫూర్తితో శ్రీగణేష్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్. శ్రీగణేష్ తెలిపారు. ఆదివారం తాడ్‌బండ్ చౌరస్తాలో చలివేంద్రాన్ని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, కాంగ్రెస్ నేత ముప్పిడి మధుకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గంలో ప్రతి ఏటా వేసవిలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్థిని తీరుస్తున్నామన్నారు. కంటోన్మెంట్ అభివృద్ధికి సిఎం రేవంత్ రెడ్డి 9.4 కోట్ల రూపాయల విడుదల చేయడం అభినందనీయమన్నారు. నియోజకవర్గం ప్రజలు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పవర్ బోర్‌ను ప్రారంభించిన కార్పొరేటర్

పవర్‌బోర్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మీ తదితరులు

కంటోన్మెంట్, మార్చి 23 ప్రభాతవార్త : ఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎలాంటి నీటి సమస్య తలెత్తకుండా అన్నిరకాల చర్యలను తీసుకుంటున్నామని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం అడ్డగుట్ట డీ సెక్షన్‌లో బీఆర్ఎస్ నాయకులు, బస్తివాసులతో కలిసి పవర్ బోరు, స్టాటిక్ ట్యాంక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ సహకారంతో డివిజన్ పరిధిలోని బస్తి, కాలనీల ప్రజలకు

సంత్ రవిదాస్ మహారాజ్ బోధనలు ప్రపంచానికి మార్గదర్శకం

హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ

హైదరాబాద్, మార్చి 23 ప్రభాతవార్త: సంత్ శిరోమణి రవిదాస్‌మహారాజ్ బోధనలు మానవత్వం, సమానత్వం, భక్తి విలువలను సమాజానికి తెలియజేశారని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ చెప్పారు. నల్లకుంట డివిజన్‌లోని తిలక్‌నగర్‌లోగల సంఘర్ జాతి సంఘ్ విద్యానగర్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నాడిక్కడ రవిదాస్ మహారాజ్ 648వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. రవిదాస్ మహారాజ్ శిష్యురాలు మీరాబాయి ఆయన మార్గదర్శకత్వంలో శ్రీకృష్ణుడి భక్తి మార్గాన్ని స్వీకరించి తన కీర్తనల ద్వారా దైవిక ప్రేమను అమరత్వం పొందారని ఆయన వివరించారు. నిజమైన మోక్షం, భక్తి, ధర్మబద్ధమైన చర్యలు ద్వారా లభిస్తుందని, సాధువు బోధనలు నొక్కి చెప్పాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన సూత్రాలను అనుసరించి

ప్రసంగిస్తున్న బండారు దత్తాత్రేయ

సమాజంలో ప్రేమ, సమానత్వాన్ని, భక్తిని వ్యాప్తి చేయాలని గవర్నర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘర్ జాతి సంఘ్ విద్యానగర్ కమిటీ ప్రధాన కార్యదర్శి పి.నర్సింగ్‌రావు, కోశాధికారి లక్ష్మణ్‌ప్రసాద్, ఆర్గనైజర్ విష్ణుహీరాలాల్, కిషోర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమంలో రాజీపడం

సరూర్‌నగర్, మార్చి 23 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం విషయంలో రాజీపడే ప్రసక్తే లేదనీ వాటి కోసం ప్రభుత్వాన్ని ఎదురించడానికి కూడా వెనుకాడనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి స్పష్టంచేశారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 1వ డివిజన్ నవయువ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ఆమె ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియో జకవర్గ ప్రజల సంక్షేమమే ముఖ్యమనీ ఇక్కడి ప్రాంతాలను అభివృద్ధి చేస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం విషయంలో వెనుకడుగు వేసే ప్రసక్తేలేదని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని ఎదురించి అయినా నియోజకవర్గానికి నిధులు తీసుకొస్తామని ఆమె తెలిపారు. కాలనీల్లో భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. అంతకుముందు ఆమె స్థానిక సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని కాలనీవాసులకు హామీనిచ్చారు. కాగా స్థానిక మహిళలు సబితాఇంద్రారెడ్డిపై పుష్పాలు కురిపించి కాలనీలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మాజీ ఎంపిటిసి పెద్దబావి ఆనంద్‌రెడ్డి, కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, స్థానిక డివిజన్ కార్పొరేటర్ పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు మురళీకృష్ణమాచారితో పాటు భీమిడి జంగారెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, సంరెడ్డి వెంకట్‌రెడ్డి, పెద్ద సంఖ్యలో కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

రంజాన్ తోఫాలను ఎప్పుడు ఇస్తారు?:

సరూర్‌నగర్, మార్చి 23 ప్రభాతవార్త: ముస్లిం లకు ముఖ్యమైన పండుగ అయిన రంజాన్ సమీపిస్తున్నా ఇంకా ఎప్పుడు రంజాన్ తోఫాలను ముస్లిం కుటుంబాలకు ఇస్తారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పట్లోళ్ల సబితారెడ్డి ప్రశ్నించారు. హైదరాబాద్ నగర శివార్లలోని మహేశ్వరం నియో జకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధి కిందకు వచ్చే పహాడీషరీఫ్‌లో ఏర్పాటు చేయించిన ఇఫ్తార్‌విందుకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రార్థనలు చేసి ఉపవాస దీక్షలు విరమించిన ముస్లిం మహిళలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు.

మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

రిజర్వేషన్లను అమలుకు జీవో జారీ చేయాలి

ఎంపి ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, మార్చి 23 ప్రభాతవార్త : రిజర్వేషన్లను అమలుచేయడానికి వెంటనే జీవో జారీ చేయాలని ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. 26 బిసి సంఘాల నాయకుల డిమాండ్ అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు 29 శాతం నుంచి 42 శాతానికి పెంచుతూ అలాగే స్థానిక సంస్థల రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతంకు పెంచుతూ రెండు బిల్లులు పాస్ చేయడం చారిత్రాత్మకం అన్నారు. అందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలన్నారు. ఆదివారం విద్యానగర్‌లోని బిసి భవన్‌లో 26 బిసి కుల సంఘాల నాయకులు మణికంఠ, రాజు నేత అధ్యక్షతన సమావేశం జరిపారు. భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ ఈ బిల్లు చట్టం చేయాలి. వెంటనే ప్రభుత్వం రెండు జీవోలు జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు. ఈ బిల్లులను కేంద్రానికి పంపి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకోవాలని చూడడం సరికాదని, బీహార్, తమిళనాడు ప్రభుత్వాలు గతంలో అనుసరించిన విధాన ప్రక్రియను ఇక్కడా పాటించాలని కోరారు. బీహార్, తమిళనాడులో రిజర్వేషన్లు పెంచినప్పుడు బిల్లులు పాస్ చేయడానికి చట్టాలు చేసినప్పుడు మొదట జీవోలు జారీచేసి ఉద్యోగాలు భర్తీచేశారని తర్వాత కొందరు కోర్టు పోయినప్పుడు సుప్రీంకోర్టు రిజర్వేషన్లను కొట్టివేస్తే అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై వత్తిడి తెచ్చి రాజ్యాంగ సవరణ చేసింది. ఈ ధపా సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్ళినా బీసీల కేసు గెలుస్తుందన్నారు.

సమావేశంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చెరుకు మణికంఠ, మలిదశ ఉద్యమకారుడు రాజు నేత, నీల వెంకటేష్, రాజేందర్, అనంతయ్య, మోదీ రామ్‌దేవ్, భాస్కర్ ప్రజాపతి, రమాదేవి, గుజ్జరి రాఘవేందర్, యాదయ్యగౌడ్, నర్సింహా గౌడ్, నరేశ్ ముదిరాజ్, స్వామి గౌడ్, రవీందర్ యాదవ్, కుమార్ యాదవ్, మల్లేశం, బాలయ్య, బాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో ఫోర్లు.. సిక్సర్ల వర్షం

ఉప్పల్, మార్చి 23 ప్రభాతవార్త : ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఆదివారం జరిగిన ఐపిఎల్ మ్యాచ్‌తో స్టేడియం బయట కోలాహలం నెలకొంది. ఆదివారం సన్‌రైజర్స్, రాజస్థాన్‌ల మధ్య జరిగిన మ్యాచ్‌లో స్థానికంగా సందడి నెలకొంది. మధ్యాహ్నం 12 గంటల నుంచే వివిధ ప్రాంతాల నుంచి ప్రేక్షకులు స్టేడియం లోపలికి రావడం ప్రారంభించారు. మధ్యాహ్నం 3.30 గంటలకు మ్యాచ్ ప్రారంభ సమయానికి ప్రేక్షకులు తక్కువ సంఖ్యలో ఉన్నప్పటికి గంట తర్వాత పూర్తిస్థాయిలో నిండిపోయింది. స్టేడియం లోపల మూడంచెల భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయగా, స్టేడియంలోకి వచ్చే దారులను పోలీసులు మూసివేసి టిక్కెట్లు ఉన్నవారినే లోపలికి అనుమతించారు. క్రీడాకారులు పెవిలియన్‌కు వచ్చే సమయంలో ఫోటోలు తీసేందుకు ప్రేక్షకులు పోటీ పడ్డారు. స్టేడియంలో ఉదచయం నుంచి విధులు నిర్వహిస్తున్న పోలీసులకు రాత్రి వరకు భోజనాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పలువురు ఇన్‌స్పెక్టర్లు, ఎసిపిలు గేట్‌నెం.2 నుంచి వెళ్లే దారిలో బోజనాల వ్యాన్ కోసం ఎదురు చూస్తూ గడిపారు. వేల సంఖ్యలో పోలీసులు విధులలో ఉండడం వల్ల ఆహారం అందించేందుకు నిర్వహకులు ఇక్కట్లు ఎదుర్కొన్నారు. సన్‌రైజర్స్ 287 భారీ టార్గెట్ విధించింది. సెంచరీతో ఇషాన్ కిషన్ కదం తొక్కారు. రాజస్థాన్ బౌలర్లకు సన్‌రైజర్స్ బాట్స్‌మెన్స్‌లు చుక్కలు చూపించారు. స్టేడియంలో సిక్సర్లతో మార్మోగింది.

ఐపిఎల్ మ్యాచ్‌తో ఉప్పల్‌లో సందడి...

ఐపిఎల్ మ్యాచ్ చూసేందుకు ప్రేక్షకులు అధికంగా తరలిరావడంతో గ్యాలరీలు నిండిపోయాయి. అధికశాతం మంది కాంప్లమెంటరీ పాసుల కోసమే తంటాలుపడ్డారు. ఆదివారం కావడంతో మ్యాచ్‌కు మరింత డిమాండ్ ఏర్పడింది. కేవలం తక్కువ రేటు ఉన్న టిక్కెట్లకు మాత్రమే డిమాండ్ ఉండగా, అధిక రేట్లు ఉన్న టిక్కెట్లు కొనుగోలు చేసేందుకు ప్రేక్షకులు ఆసక్తి చూపలేదు. అదే విధంగా పలువురు రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు కాంప్లమెంటరీ పాసులు పొంది తమ బంధువులు, అనుయాయులకు ఇచ్చారు. మరోవైపు పోలీసులు, ఇతర అధికారులు మధ్యాహ్నం నుంచే బందోబస్తులో ఉండడంతో రాత్రి వరకు నిరసించిపోయారు.

అధిక రేట్లతో తినుబండరాల విక్రయాలు...

ఐపిఎల్ మ్యాచ్‌ల సందర్భంగా రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఉన్నతాధికారుల సాక్షిగా స్టేడియంలో తినుబండరాల రేట్లు ఇష్టానుసారంగా పెంచి విక్రయిస్తున్నా ఎవరూ పట్టించుకోలేదు. క్రికెట్ మ్యాచ్ చూసేందుకు లోపలికి వచ్చిన ప్రేక్షకులు మ్యాచ్ ముగిసేవరకు బయటకు వచ్చేందుకు వీలు లేదు. బయటకు వస్తే వారి పాసులు తిరిగి అనుతించకుండా నిర్వహకులు నిబంధనలు విధించారు. బిర్యానీ ఫ్యాకెట్లు, టీ, కాఫీ, కూల్ డ్రింక్ వంటి పానీయాలను ఇష్టారాజ్యంగా రేట్లు పెంచి విక్రయాలు చేశారు. బయట తక్కువ ధరకు లభించే వస్తువులను స్టేడియంలోకి తెచ్చి రేట్లు పెంచి విక్రయిస్తున్నా ఎవరూ పట్టించుకోలేదు.

కార్పొరేట్ బాక్స్‌లు, విఐపిలు, పోలీసులు, ఇతర ప్రముఖులకు మాత్రమే తినుబండరాలు, నీటి బాటిల్స్ ఉచితంగా అందిస్తున్నారు. ప్రేక్షకులకు మాత్రం మంచినీటితో మొదలుకొని తినుబండరాల వరకు కౌంటర్లవద్దే కొనుగోలు చేయాల్సి వచ్చింది. పోలీసులు సైతం చూసీచూడనట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరో ఆరు మ్యాచ్‌లు జరగాల్సి ఉన్నందున అధిక రేట్లకు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని ప్రేక్షకులు కోరుతున్నారు.

బ్లాక్‌లో టికెట్లు విక్రయిస్తున్న 19 మంది అరెస్ట్

ఉప్పల్‌లో సన్‌రైజర్స్, రాజస్థాన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ టిక్కెట్లు బ్లాక్‌లో విచ్చలవిడిగా అమ్మకాలు సాగించారు. స్టేడియం పరిసరాలతో పాటు, మెట్రో స్టేషన్ల వద్ద విక్రయాలు చేశారు. బ్లాక్‌లో మ్యాచ్‌టిక్కెట్లు విక్రయిస్తున్న 19 మందిని రాచకొండ పోలీసులు పట్టుకుని వారినుంచి 45 టిక్కెట్లు స్వాధీనంచేసుకున్నారు. శనివారం ముగ్గురిని, ఆదివారం 16 మందిని అరెస్ట్ చేశారు.

ఓఆర్ఆర్‌పై కారు టైరు పేలి డ్రైవర్ దుర్మరణం

నార్సింగి, మార్చి 23 ప్రభాతవార్త : ఔటర్ రింగ్ రోడ్డుపై వెళ్తున్న కారు టైర్ పేలి డ్రైవర్ దుర్మరణం చెందాడు. ఈ విషాదకర సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... ఆనంద్(34) క్యాబ్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఇతడు తన జైలో కారు(ఎపి 27టిఎ 8227) ఆదివారం తెల్లవారుఝామున తెలంగాణ పోలీసు అకాడమి టోల్‌గేట్ నుంచి నార్సింగి టోల్‌గేటుకు మధ్యలో ఔటర్ రింగ్ రోడ్డుపై వెళ్తుండగా కారు టైర్ పేలిపోయింది. దీంతో వేగం అదుపు తప్పి మరో లైన్‌లో వెళ్తున్న టాటా సఫారి కారు(టిఎస్10ఎఫ్‌జి 5246)ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఆనంద్ సంఘటనా స్థలంలోనే తీవ్ర గాయాలపాలై దుర్మరణం చెందాడు. సఫారి కారులో ఉన్న ఐదుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి గాయాలపాలైన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి మృతి

తార్నాక, మార్చి 23 ప్రభాతవార్త : కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై గంగాధర్, స్థానికుల కథనం ప్రకారం. వనపర్తి జిల్లాకు చెందిన చంద్రయ్య కుమారుడు ఏ.రాజు(45) లాలాపేట్ వినోభానగర్ బస్తీలో తన భార్య, ముగ్గురు పిల్లలతో నివాసముంటూ కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇదిలా ఉండగా తరుచు మధ్యం సేవిస్తు కుటుంబాన్ని పట్టించుకోకపోవడంతో తరుచు భార్య, భర్యల మధ్య గొడవలు జరుగుతుండేవి ఈ క్రమంలో ఇటీవల కూడా గొడవలు పడ్డారు. ఈ క్రమంలో ఆదివారం భార్య,పిల్లలు బయటకు వెళ్లారు. మధ్నాహ్నం ఇంటి తలుపులు పెట్టి ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్యహత్యకు పాల్పడ్డాడు. దీంతో ఇంటి యజమాని చూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్‌కు పంపించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కూకట్‌పల్లి ఐడిఎల్ చెరువు సమీపంలో అగ్ని ప్రమాదం

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 23, ప్రభాతవార్త : కూకట్‌పల్లిలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఐడిఎల్ చెరువు సమీపంలో డీజల్ ట్యాంకర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పక్కనే ఉన్న కారు సైతం మంటలకు ఆహుతి అయ్యింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు.

ఆయుష్మాన్ రీహాబిలిటేషన్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

వనస్థలిపురం,మార్చి 23 ప్రభాతవార్త : వనస్థలిపురం ఎఫ్ సీఐ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ రిహబిలిటేషన్ కేంద్రాన్ని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరై ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధునాతన పరికరాలతో ఈ సెంటర్ ను ప్రారంభించిన నిర్వాహకులు డా. జీవికేఆర్ గౌడ్, డా. ఎమ్ రాజేందర్ రెడ్డి, డా. బి విజయ్ కుమార్, డా. కే కిషోర్ రెడ్డి లకు శుభాకాంక్షలు తెలిపారు. పేదవారికి మానవతా దృక్పథంతో సేవలందించాలని వారు కోరారు. రిహబిలిటేషన్ సెంటర్ ద్వారా ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యాన్ని అందించి ఆరోగ్యాన్ని రక్షించాలనే విధంగా వారికి భరోసా కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, సామ రంగారెడ్డి, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బండి దీక్షిత్ పలు పార్టీలకు చెందిన నేతలు, నాయకులూ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ రిహాబిలిటేషన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

మధుర ఫలం..విష తుల్యం..

*** నగరానికి చేరుతున్న మామిడి దిగుమతి * పండ్లుగా మాగించేందుకు రసాయనాలు వాడకం**
*** రహస్య గోదాముల్లో గుట్టుచప్పుడు కాకుండా నిల్వలు * చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు**

హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త: మామిడి పండ్లు పసుపురంగులో నిగనిగలాడుతుంటే తొందరపడి కొనుగోలు చేయొద్దు. అవి కార్బైట్, రసాయనాలతో పండించినవా ? లేకా సహజసిద్ధంగా పండినవా తెలుసుకుని కొనుగోలు చేయండి. ఆరోగ్యకరమైన పండ్లను కొందరు వ్యాపారులు లాభాపేక్షతో విషతుల్యం చేస్తున్నారు. రసాయనాలు, కార్బైట్ వంటివి ఉపయోగించి కృత్రిమంగా పండ్లను మగ్గిస్తున్నారు. ఇవి ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని శాస్త్రవేత్తలు హెచ్చరించడంతో ఈ విధానాన్ని ప్రభుత్వం నిషేధించింది. వ్యాపారులు రసాయనాలతో పండ్లను మగ్గిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అయినా వారిలో మార్పు కనిపించడం లేదు. జాంబాగ్,సికింద్రాబాద్ మోండా మార్కెట్‌తోపాటు కొత్తపేట్ పాత ఫ్రూట్ మార్కెట్ సమీపంలోని కొన్ని గోదాముల్లో కొందరు వ్యాపారులు నిషేదిత రసాయనాలతో పండ్లను మగ్గిస్తున్నారు.

మామిడి పండ్లే...

వేసవిలో పండ్ల మార్కెట్‌కు టన్నులకొద్దీ మామిడి దిగుమతి ఉంటుంది. సీజన్ కేవలం రెండు నెలలే ఉండటంతో వాటిని సహజ పద్ధతిలో మగ్గించడానికి సమయం పడుతుందని వ్యాపారులు కార్బైట్, ఫౌడర్‌ను వినియోగిస్తున్నారు. పక్వానికి రాని పండ్ల మధ్య రసాయనాలు ఉంచడం వల్ల అవి తెల్లవారే సరికి మగ్గిపోతాయి. అటువంటి పండ్లు తినడం వల్ల ఆరోగ్యానికి చేటు అని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రసాయనాల వినియోగంపై ఫుడ్‌సేఫ్టీ, ఉద్యానవన, మార్కెటింగ్ శాఖ అధికారులు నిఘా పెట్టినా చాలామంది వ్యాపారులు శివారు ప్రాంతాల్లో తమ కార్యకలాపాలను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు.

రహస్య గోదాములు...

అతిపెద్ద పండ్ల మార్కెట్ అయిన గడ్డిఅన్నారం మార్కెట్‌లో గతంలో ఫుడ్‌సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించగా కార్బైట్ చైను నుంచి దిగుమతి అవుతున్న రసాయనపౌడర్‌ను వినియోగిస్తున్నట్లు బయటపడింది. అయితే ఇటీవల మార్కెట్ సైతం శివారు ప్రాంతానికి తరలడంతో అక్కడ సమీప ప్రాంతాలతోపాటు,గతంలో గడ్డిఅన్నారం, చైతన్యపురి ప్రాంతాల్లో వినియోగించుకున్న గోదాంలలో తమ కార్యకలాపాలను యథావిధిగా కొనసాగిస్తున్నారు.అక్కడ కార్బైట్‌తో మాగించిన తర్వాత సిటీలోని చిన్నచిన్న వ్యాపారులకు అమ్ముతున్నారు. ముఖ్యంగా చైనా నుంచి దిగుమతి అయిన కార్బైట్‌ను గోదాముల్లో నిల్వచేస్తున్నారు.పండ్లను ఇక్కడికి తరలించడం లేదా కోరుకున్న వ్యాపారులకు వారి స్థావరాలకే రసాయన పౌడర్‌లను పంపిణీ చేస్తున్నారు. రెయిన్ బజార్, మొఘల్‌పురా, మీర్‌చౌక్‌తోపాటు,హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట్, చర్లపల్లి, కాటేదాన్, పహాడీషరీఫ్ వంటి ప్రాంతాల్లో రహస్య గోదాముల్లో ఉన్నాయి.

ఎల్బీ నగర్‌లో దారుణ హత్య

పోలీసుల అదుపులో నిందితులు

మన్సూరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త: ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధి శివగంగా కాలనీలో పాత నేరస్తుడైన బొడ్డు మహేష్ అర్ధరాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. పాత కక్షల నేపథ్యంలోని హత్య జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. హత్యకు పాల్పడిన నలుగురు నిందితులు పోలీసులకు లొంగిపోయినట్టు సమాచారం. పోలీసులు, మృతుడి కుటుంబ సబ్యుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్, భరత్ నగర్‌కు చెందిన బొడ్డు మహేష్ (31) ప్రస్తుతం ఆర్టీసీ కాలనీలో నివాసం ఉంటున్నాడు. మహేష్‌కు భార్య, కూతురు ఉన్నారు. కాగా బొడ్డు మహేష్‌కు పురుషోత్తం, సందీప్, రాము, నాగార్జునతోపాటు మరికొందరితో స్నేహితం ఉన్నది. స్నేహితులైనప్పటికీ బొడ్డు మహేష్, పురుషోత్తం వేరువేరుగా గ్యాంగులు నడుపుతున్నారు. కొన్నేళ్లుగా ఇరువురి మధ్య ఆధిపత్యపోరు కొనసాగుతుంది. రెండు సంవత్సరాల క్రితం తట్టిఅన్నారంలోని ఓ బార్‌లో మద్యం మత్తులో బొడ్డు మహేష్, పురుషోత్తం గొడవపడ్డారు. పురుషోత్తం బీరు బాటిల్‌తో మహేష్ తలపై కొట్టడంతో గాయాలయ్యాయి. నాటి నుంచి బొడ్డు మహేష్. పురుషోత్తం మధ్య కక్షలు పెరిగాయి. తనపై దాడికి పాల్పడిన పురుషోత్తం పై బొడ్డు మహేష్ కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలో మూడు నెలల క్రితం చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ క్లినిక్‌వద్ద ఉన్న పురుషోత్తంతోపాటు మరో వ్యక్తిపై బొడ్డు మహేష్ దాడికి పాల్పడ్డాడు. పురుషోత్తం అతని మిత్రుడు త్రుటిలో ప్రాణాలతో బయటపడ్డారు. దాడికి పాల్పడిన బొడ్డు మహేష్‌ను చైతన్యపురి పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు. 20 రోజుల క్రితం బొడ్డు మహేష్ జైలు నుంచి విడుదలయ్యాడు. మహేష్ బ్రతికి ఉంటే తనకు ప్రాణహాని ఉందని గ్రహించిన పురుషోత్తం అతని మిత్రులు.. ఎలాగైనా మహేష్‌ను అంతమొందించాలని పథకం వేసుకున్నారు. పథకంలో భాగంగా మూడు రోజుల నుంచి మహేష్‌ను వెంబడిస్తూ అదను కోసం చూస్తున్నారు. శనివారం అర్ధరాత్రి 12 గంటల మూడు నిమిషాల సమయంలో బొడ్డు మహేష్ తన స్నేహితుడితో కలిసి యాక్టివా హోండాపై ఆర్టీసీ కాలనీ నుంచి శివగంగా కాలనీ వైపుకు వెళుతున్నాడు. అప్పటికే ఆ ప్రాంతంలో మాటువేసి ఉన్న పురుషోత్తం గ్యాంగ్ మహేష్ శివగంగా కాలనీ వద్దకు చేరుకోగానే వెనుక నుంచి కారుతో బైకును ఢీకొట్టారు. బైకు పైనుంచి మహేష్ కింద పడిపోగానే కారులో ఉన్న పురుషోత్తం, నాగార్జున, రాము, సందీప్ ఒక్క ఉదటున కిందికి దిగారు. పరిగెత్తుతున్న మహేష్‌ను వెంబడించి గొడ్డలి, కత్తులు, కొడవళ్లతో విచక్షణారహితంగా దాడి చేసి పరారయ్యారు. రక్తపు మడుగులో పడి ఉన్న మహేష్ ను ఎల్బీనగర్లోని కామినేని ఆసుపత్రికి తరలించగా అప్పటికి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. బొడ్డు మహేష్‌ను హత్య చేసిన అనంతరం నిందితులు పురుషోత్తం, సందీప్, నాగార్జున, రాము పోలీసులకు లొంగిపోయినట్లు సమాచారం. హత్యలో మరికొందరు పాల్గొన్నట్టు పోలీసులు భావిస్తున్నారు... వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను నియమించారు. పోలీసుల అదుపులో ఉన్న నలుగురిని ఓ రహస్య ప్రదేశంలో ఉంచి విచారిస్తున్నట్లు తెలిసింది.. బొడ్డు మహేష్‌ను దారుణంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మృతుడి సోదరి మౌనిక ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహేష్ (ఫైల్ ఫొటో)

ఏడుపాయల్లో భక్తుల సందడి

పూజలందుకుంటున్న వనదుర్గాభవానీమాత

పాపన్నపేట, మార్చి 23, ప్రభాతవార్త:
పవిత్రపుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గాభవానీమాత ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆలయానికి ఆయాప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి తమమొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరపాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించి ఒడిబియ్యంనింపి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికిచేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఇఓ చంద్రశేఖర్, ఆలయ సిబ్బంది శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బత్తిని నర్సింలు, రాజు, వరుణాచారిలు తగు ఏర్పాట్లుచేశారు. ఆలయానికి వచ్చిన భక్తులు ఆలయ అర్చకులు శంకరశర్మ, పార్థివశర్మ, రాముశర్మ, నాగరాజుశర్మలు వేదమంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఆలయపరిసరాల్లో ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ నిఘా ఏర్పాటుచేశారు.

సిబిఎల్ పరిశ్రమలో షహీద్ దినోత్సవం

సిబిఎల్ పరిశ్రమలో షహీద్ దినోత్సవాన్ని జరుపుకుంటున్న కార్మికులు

చౌటకూరు, మార్చి 23, ప్రభాతవార్త:
భగత్‌సింగ్ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.బాగారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని శివంపేట సిబిఎల్‌పరిశ్రమలో ఆదివారం భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురుల 94వ వర్ధంతిని పురస్కరించుకుని (షహీద్ దివస్) భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘననివాళులు అర్పించారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రసన్నరావు, నాయకులు నాగభూషణం, మల్లారెడ్డి, విష్ణువర్ధన్‌గౌడ్, చంద్రయ్య, బి.విఠల్, లక్ష్మారెడ్డి, జలీల్,

భర్తపై భార్య హత్యాయత్నం

మునిపల్లి, మార్చి 23, ప్రభాతవార్త:
వివాహేత సంబంధానికి అడ్డు తొలగించుకునేందుకు భర్తపై భార్య హత్యాయత్నం చేసిన సంఘటన మండల పరిధిలోని పెద్దగోపులారలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి ఎస్ఐ రాజేష్ నాయక్ కథనం ప్రకారం పూర్తి వివరాలు... పెద్దగోపులారంకు చెందిన కొంశెట్టిపల్లి రవి ఝరాసంగం మండలంలో పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నాడు. సంగారెడ్డికి చెందిన హరితతో రవికి వివాహం జరిగింది. భర్తతో కాపురం చేస్తూనే సంగారెడ్డికి చెందిన మిరుదొడ్డి సాయి ప్రదీప్‌తో వివాహేతర సంబంధం కొనసాగిస్తూ వస్తోంది. తమ అక్రమ సంబంధానికి భర్త అడ్డు ఉండకూడదన్న దురుద్దేశంతో శనివారం రవిని కారుతో ఢీకొట్టి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు హరిత ప్రియుడు సాయి ప్రదీప్ తన స్నేహితుడు సాయి కిరణ్‌తో కలిసి గ్రామ శివారులోని వెంకటఖాజా దర్గా వద్ద రోడ్డుపై ద్విచక్ర వాహనంతో కానవచ్చిన రవిని కారుతో (టిఎస్ 15ఎఫ్ఎల్ 7000) ఢీకొట్టగా ప్రమాదం ఉంచి రవి చాకచక్యంగా తప్పించుకుని ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రమాదానికి కారకులైన నిందితులను అదుపులోకి తీసకుని ఎస్ఐ రాజేష్ నాయక్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. వెంకటేష్, ఎం.విఠల్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

ప్రతిరైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి

-బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎన్‌వై యాదవ్

మిరుదొడ్డి, మార్చి 23, ప్రభాతవార్త:
కాంగ్రెస్‌సర్కారు ఎన్నికల్లో ఇచ్చినహామీ ప్రకారం అర్హులైన రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేయకుండా మాటతప్పి రైతులకు తీరని అన్యాయం చేస్తుందని బిఆర్ఎస్ జిల్లానాయకులు ఎన్‌వై యాదవ్ మండిపడ్డారు. మండలపరిధిలోని మోతెలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ సర్కారు పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్‌సర్కారు ఇచ్చినమాటప్రకారం ప్రతిరైతుకు వెంటనే రూ.2లక్షల రుణమాఫీ చేయాలన్నారు.

సబ్సిడీపై మహిళారైతులకు వ్యవసాయ పనిముట్లు

చిన్నకోడూరు, మార్చి 23, ప్రభాతవార్త:
చిన్నకోడూరు మండలంలో మహిళారైతులకు 50శాతం సబ్సిడీపై ఎస్ఎంఎంపథకంలో పనిముట్లు మంజూరుచేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి జయంత్‌కుమార్ తెలిపారు. పథకంలో స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, రొటావేటర్లు, కల్టివేటర్లు, సీడ్ కం ఫర్టిలైజర్ డీలర్లు ఉన్నాయని తెలిపారు. అసక్తిగల మహిళారైతులు ఈనెల 26న అప్లికేషన్ ఫార్మ్ పట్టా పాసుబుక్, ఆధార్, ట్రాక్టర్ పనిముట్లకు ట్రాక్టర్ ఆర్‌సి జతపరిచి మండలవ్యవసాయాధికారి కార్యాలయంలో అప్పగించాలన్నారు. మండలంలోని మహిళారైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సిఎంని విమర్శిస్తే చూస్తూ ఊరుకోం

విలేకరులతో మాట్లాడుతున్న డిసిసి ప్రధానకార్యదర్శి నాగరాజుయాదవ్

సిద్ధిపేట అర్బన్, మార్చి 23, ప్రభాతవార్త:
నియోజకవర్గ అభివృద్ధిని ఎమ్మెల్యే హరీష్‌రావు గాలికొదిలేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్యపు ప్రచారాలుచేస్తూ కాలం వెళ్లదీస్తున్నారు తప్ప ఒరగబెట్టిందేమీలేదని డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజుయాదవ్ మండిపడ్డారు. సిద్ధిపేటలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ సర్కారు హయాంలో హరీష్‌రావు కమిషన్లువచ్చే పనులుమాత్రమే చేసి నిజమైన అభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. సమావేశంలో నాయకులు కొరిమి రాజు, మందపల్లి సంపత్, కల్లూరి నర్సయ్య, నరేష్, మధు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కార్యాలయంలో ఇఫ్తార్ విందు

జహీరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:
పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్‌విందుకు పట్టణంతోపాటు నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీలు హాజరై ఇఫ్తార్‌విందును స్వీకరించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ జి గుండప్ప, నాయకులు షేక్ ఫరీద్, మోహియోద్దిన్, పెంటారెడ్డి, విజయ్‌కుమార్, మచ్చేందర్, తట్టు నారాణ, నర్సింలు యాదవ్, సంజీవరెడ్డి, వెంకటేశం, మున్నూర్ రవీందర్, ముస్లింమతపెద్దలు నాసింగోరి, సైఫోద్దిన్‌గోరి పాల్గొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ 94వ వర్ధంతి వేడుకలు

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల పటానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు



భగత్‌సింగ్‌న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

మెదక్ అర్బన్, మార్చి 23, ప్రభాతవార్త:
దేశస్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే పోరాడి, ఉరికంబాన్ని ముద్దాడి అమరులైన విప్లవకెరటాలు కామ్రేడ్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతిని సిపిఎం మెదక్‌జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని పోస్ట్‌ఆఫీస్ చౌరస్తా వద్ద వారి చిత్రపటానికి పూలమాలలువేసి, ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈసందర్భంగా సిపిఎం పార్టీ మెదక్‌జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ మాట్లాడుతూ భారతస్వాతంత్ర్య సమర యోధులు, దేశస్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో సిపిఎం మెదక్‌జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోరెంకల మల్లేశం, మహేందర్ రెడ్డి, బాలమణి, నాయకులు నాగరాజు, సంతోష్, గౌరి, అజయ్, సత్యం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ జయంతి, వర్ధంతిని ప్రభుత్వాలే అధికారికంగా నిర్వహించాలి...

సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:
భగసింగ్‌జయంతి, వర్ధంతిని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలే అధికారికంగా నిర్వహించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయకార్యదర్శి కనుకుంట్ల శంకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి జేరిపోతుల జనార్ధన్‌లు డిమాండ్‌చేశారు. జిల్లా కేంద్రంలో భగత్‌సింగ్ 94వవర్ధంతి సందర్భంగా ఆయనవిగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐటియూసి, ఏఐఎస్ఎఫ్, నాయకులు కిష్టపురం లక్ష్మణ్, రామగళ్ల నరేష్, మిట్టపల్లి సుధాకర్, జక్కుల అనిరుడ్, అరుణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎబివిపి ఆధ్వర్యంలో...
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఎబివిపి) సిద్ధిపేట శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు, దేశభక్తులు భగత్‌సింగ్. రాజ్‌గురు. సుఖ్‌దేవ్‌ల వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎబివిపి జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య మాట్లాడుతూబ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవల్ అన్నారు. నేటియువత వారి దేశభక్తిని, పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని దేశ పునర్నిర్మాణంలో భాగంకావాలన్నారు. కార్యక్రమంలో ఎబివిపినాయకులు అనీష్, పరశురాం, సాయిశంకర్, శ్రవణ్, శివ, కార్తీక్, విష్ణు, జశ్వంత్ పాల్గొన్నారు.

యువత భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి...

-ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజ్‌కుమార్

హుస్నాబాద్‌టౌన్, మార్చి 23, ప్రభాతవార్త:
నేటియువత భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఏఐవైఎఫ్ సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్‌కుమార్ అన్నారు. ఆదివారం ఆయన 94వ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణంలోని అనభేరినగర్, ఆర్‌టిసి బ్యాంక్‌కాలనీలో ఘనంగానిర్వహించారు. ఈసందర్భంగా భగత్‌సింగ్‌చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బిచ్చల శ్రీనివాస్, నాయకులు సంఘ రాజుయాదవ్, అలీ, రాజు తదితరులున్నారు.

మేయర్‌ను కలిసిన కార్పొరేటర్

మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి వినతిపత్రం అందచేస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, మార్చి 23, ప్రభాతవార్త:
హైద్రాబాద్‌లోనిజిహెచ్ఎంసికార్యాలయంలో మేయర్‌గద్వాల్ విజయలక్ష్మిని, కమిషనర్ ఇలంబర్తిని రామచంద్రాపురం కార్పొరేటర్, స్టాండింగ్ కమిటి సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ మర్యాద పూర్వకంగా కలుసుకుని డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరుచేయాలని వినతిపత్రం అందచేశారు. డివిజన్ పరిధలో సిసిరోడ్లు, మీట్‌మార్కెట్, రాయసముద్రంచెరువు సుందరీకరణ, మల్టీ పర్పస్ ఫంక్షన్‌హాల్‌లకొరకు చర్చించినట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈసందర్భంగా స్టాండింగ్‌కమిటి సమావేశంలో డివిజన్‌పరిధిలోని ప్రధానసమస్యలపై చర్చించినట్లు కార్పొరేటర్ వివరించారు. డివిజన్‌లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలుతీసుకుంటామని మేయర్, కమిషనర్ హామిచేశారని కార్పొరేటర్ వివరించారు. నూతనంగా ఎన్నికైన స్టాండింగ్ కమిటి సభ్యులను మేయర్‌ఘనంగా సన్మానించారు.

కెజిబివిని సందర్శించిన ఎంఈఓ

సరుకులను పరిశీలిస్తున్న మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్

సిర్గాపూర్, మార్చి 23, ప్రభాతవార్త:
మండలకేంద్రమైన సిర్గాపూర్‌లోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంను శనివారం సేఫ్టీ, సెక్యూరిటీలోభాగంగా మండలవిద్యాధికారి నాగారంశ్రీనివాస్ సందర్శించారు. విద్యాలయంలో విద్యనందుకుంటున్న విద్యార్థినులకు అందుబాటులో ఉన్నసౌకర్యాలు (వాష్‌రూం, స్టోర్‌రూం, సాన్నాలగదులు, వంటగది)పరిశీలించిపరిసరాలు, విద్యార్థినులను పలువిషయాలపైఆరాతీశారు. క్రమశిక్షణతో, సురక్షితవాతావరణంలో విద్యనందుకుంటున్నట్లు విద్యార్థినులు పేర్కొన్నట్లు ఎంఈఓ వివరించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సంతోషి కుమారి, సిఆర్‌పి శివకుమార్‌లు ఉన్నారు.

రామచంద్రాపురం ఈద్గాలో ఇఫ్తార్ విందు

-మైనార్టీ నాయకులతో చర్చించిన ఆదర్శ్‌రెడ్డి

రామచంద్రాపురం, మార్చి 23, ప్రభాతవార్త:
ఈనెల 27వ తారీఖున రామచంద్రాపురం పట్టణంలోని ఈద్గాలో ఇఫార్ విందును నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆదర్శ్‌రెడ్డి పట్టణంలోని తననివాసంలో ముస్లిం నాయకులతో ప్రత్యేకంగా సమావేశమయి ఇఫ్తార్‌విందు ఏర్పాట్లపై చర్చించారు. ఇఫ్తార్‌విందుకు మైనార్టీలు ప్రతి ఒక్కరు హాజరయ్యేలా చూడాలని ఆదర్శ్‌రెడ్డి మైనార్టీనాయకులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బిఆర్ఎస్‌నాయకులుకుమార్‌గౌడ్, పరమేశ్‌యాదవ్, భారతీనగర్ డివిజన్ అధ్యక్షులు బూన్, మైనార్టీ అధ్యక్షులు అజీమ్, సర్కిల్ సెక్రటరీగౌస్, మునీర్, రఫీక్, కుతుబుద్దీన్, యూసఫ్, అన్వర్, చాంద్, రియాజ్, ఆహ్మద్, షకీల్, కావలి రాములు, నర్సింగ్‌రావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

47వ రోజుకు చేరిన రిలే నిరాహారదీక్ష

-భారీవర్షాన్ని లెక్కచేయని నల్లవల్లివాసులు

గుమ్మడిదల, మార్చి 23, ప్రభాతవార్త:
డంపింగ్‌యార్డ్‌కు వ్యతిరేకంగా గతకొద్దిరోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్ష ఆదివారంతో 47వ రోజుకు చేరింది. మధ్యాహ్నం వరుణుడు ఒక్కసారిగా కరుణించి భారీ వర్షం కురవడంతో ఈదురు గాలులకు వేసుకున్న షామియాన ఎగిరిపోయినా వర్షానికి లెక్కచేయకుండా జేఏసీ నాయకులు, నల్లవల్లి వాసులు వర్షానికి తడుస్తూ దీక్షలోనే కూర్చున్నారు. తమ బతుకులు డంపింగ్ యార్డ్‌కు బలి కాకుండా ఎంతటి మహాశక్తులనైన లెక్కచేయకుండా చిన్న, పెద్ద తేడా లేకుండా, వయసుతో సంబంధంలేకుండా డంపింగ్‌యార్డ్‌నిర్మాణాన్ని ప్రభుత్వం వెంటనే నిలిపివేసేంత వరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమపచ్చటిపొలాలను, పశుసంపద, అటవీసంపద, జంతువులను, భవితరాలను కాపాడుకోవడంకోసం ఎంతటిశక్తినైనా నిర్భయంగా ఎదుర్కొంటామని తెలిపారు. కార్యక్రమంలో మల్లేశం, బంక మధు, శాంతమ్మ, గౌరమ్మ, గంగమ్మ ,మన్నే నాగమణి, పెద్దంగళ్ళ మల్లేశం, చెంది జయరత్నం, చాపల మధు, ఎర్రోళ్ల నాగులు, కుమ్మరి ఆంజనేయులు, మన్నే భాను ప్రకాష్ ,ఎర్రల్ల పోచయ్య, రాజబోయిన శ్రీనివాస్, బొడ్డు నిర్మల, వీరితో పాటు జేఏసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వడగండ్ల వానకు నేలకొరిగిన పంటలు

-అయోమయంలో అన్నదాతలు

వడగండ్ల వానకు నేలకొరిగిన జొన్నపంట దృశ్యం

ఝరాసంగం, మార్చి 23, ప్రభాతవార్త:
మండలంలోని ఆయాగ్రామాల్లో శుక్ర, శనివారాల్లో కురిసిన వడగండ్లవానకు రైతులు సాగుచేసుకుంటున్న జొన్న, మొక్కజొన్న పంటలు, మామిడికాయలు నేలబారడంతో అన్నదాతల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. కౌలురైతుల పరిస్థితి మరీదయనీయంగా ఉందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని మండలరైతులు వినతిచేస్తున్నారు.

రాజీవ్ యువవికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-యువకులకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి సూచన

విలేకరులతో మాట్లాడుతున్న యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశంచారి

సిర్గాపూర్, మార్చి 22, ప్రభాతవార్త:
రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న రాజీవ్ యువవికాస్‌పథకాన్ని ప్రతియువత సద్వినియోగం చేసుకోవాలని మండలయూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశంచారి సూచించారు. మండలకేంద్రమైన సిర్గాపూర్‌లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నాగేశంచారి మాట్లాడుతూ రాజీవ్‌యువవికాస్ పథకంలో 4లక్షలరూపాయలను ప్రభుత్వం అందిస్తుందని, 60నుంచి 80శాతం సబ్సిడీ అందుకుంటారని పేర్కొన్నారు. ప్రతియువత విధిగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రాజీవ్‌యువవికాస్ పథకంలో లబ్దిపొందేందుకు యువత ఏప్రిల్ 5వతేదీవరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పంచాంగం ఆవిష్కరించిన ఎమ్మెల్సీ యాదవరెడ్డి

గజ్వేల్ టౌన్, మార్చి 23, ప్రభాతవార్త:
గజ్వేల్‌పట్టణంలోని శ్రీమురళీ కృష్ణాలయంలో వాసవిమాత చలివేంద్రం నిర్వాహకుల ఆధ్వర్యంలో నూతనసంవత్సర పంచాంగంను ఉమ్మడి మెదక్‌జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో పంచాంగం విషయాలు ఎంతో అవసరమని, వాటిద్వారానే నక్షత్రాలు మంచిరోజులు చూడడంజరుగుతుందని అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ శ్రీవాసవిమాత చలివేంద్రం నిర్వాహకులైన అంతునూరి శివకుమార్, తోట బిక్షపతిలు ఒకమంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఏఈ మారుతతి, బిజెపి నాయకులు మాదాడి జశ్వంత్‌రెడ్డి, నంగునూరి సత్యనారాయణ, సిద్ధి బిక్షపతి, ఆదిమూలం నారాయణ, ఉప్పల వెంకటేశం, మెట్రాములు, ఏఎంసి డైరెక్టర్లు సిద్దిపేట శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, గోలి సంతోష్, మర్యాల శ్రీనివాస్, మర్యాల లింగం, అత్తెల్లి శ్రీనివాస్, మురళీ కృష్ణాలయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డంప్‌యార్డ్ వల్ల ఆగిన గుండె..

గుమ్మడిదల, మార్చి 23, ప్రభాతవార్త:
గుమ్మడిదల మండలం నల్లవల్లి ప్యారానగర్ శివారులో డంపింగ్‌యార్డ్ ఏర్పాటు చేస్తున్నారని ఆవేదనకు గురై హార్ట్ ఎటాక్‌తో నల్లవల్లి గ్రామానికి చెందిన నడిమింటి కృష్ణ(53) అనేవ్యక్తి మృతిచెందడం జరిగింది. వివరాల్లోకి వెళితే గతకొన్నిరోజులుగా ఆయన ఈడంపింగ్‌యార్డ్ వ్యతిరేక ఉద్యమంలో చాలాచురుకుగాపాల్గొన్నారు. రజకసంఘం తరపున రిలే నిరాహార దీక్షలో కూడా కూర్చున్నాడు. తనకూతురి పెళ్లిచేయడానికి కొద్దిగా భూమి అమ్మి వచ్చిన ఆడబ్బులతో కూతురుపెళ్లిచేయాలని నిర్ణయించుకున్నాడు. డంపింగ్‌యార్డ్ ప్రకటనకు ముందు కొనుగోలుదారులు వచ్చి తమభూమిని చూసివెళ్లారు. అనుకోకుండా డంపింగ్‌యార్డ్ రావడంతో వెనుకంజ వేసినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. బిడ్డలవివాహానికి ఉన్న కొద్దిభూమికూడా అమ్ముకొని వివాహంచేయలేని పరిస్థితిలో తీవ్రంగా కలతచెంది భూమికొనేనాథుడులేక ఆయన గతకొన్నిరోజులుగా ఆవేదనకు గురయ్యాడని ఇరుగుపొరుగువారు తెలిపారు. ఆదివారం ఉదయం నిరాహారదీక్ష శిబిరంవద్ద ఏడుస్తూ ఆందోళనకుగురై కిందపడిపోవడం జరిగింది. హుటాహుటిన నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. భార్య లక్ష్మి, ఇద్దరు అమ్మాయిలు మహేశ్వరి (డిగ్రీ 2వ సంవత్సరం), మమత (ఇంటర్ 2వ సంవత్సరం)ఉన్నారు. మృతుని కుటుంబసభ్యులదుఃఖానికి అంతులేకుండా పోయింది. పలువురు కంటనీరు పెట్టుకున్నారు.

చిన్నపిల్లలకు ప్రాణదానంచేస్తున్న సేవలు గొప్పవి

-ఐపిఎస్ అధికారి శ్వేత

చిన్న పిల్లలను పలకరిస్తున్న ఐపిఎస్ అధికారి శ్వేత

కొండపాక, మార్చి 23, ప్రభాతవార్త:
నిస్వార్థంగా చిన్నపిల్లలకు గుండె ఆపరేషన్‌లుచేయడం ఎంతో గర్వించదగ్గ విషయమని హైదరాబాద్ క్రైంబ్రాంచ్ ఐపిఎస్ అధికారి శ్వేత అన్నారు. ఆదివారం కొండపాక శివారులోని శ్రీసత్యసాయి సంజీవని హాస్పిటల్‌ను అమెసందర్శించి ఈనెల 13నుండి 21వరకు గుండె ఆపరేషన్‌లుచేసిన చిన్నపిల్లలను పలకరిస్తూ తల్లిదండ్రులతో మాట్లాడారు. అనంతరం హాస్పిటల్ చైర్మన్ శ్రీనివాస్ అధ్వర్వయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అమెపాల్గొని మాట్లాడుతూ గుండెప్రాబ్లం చిన్నపిల్లలకు ప్రాణదానం చేస్తున్న హాస్పిటల్ వైద్యులకు, సిబ్బందికి అమె కృతజ్ఞతలు తెలిపారు.

నర్సారెడ్డిది పాదయాత్ర కాదు దొంగయాత్ర

-బిఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు

విలేకరులతో మాట్లాడుతున్న వివిధమండలాల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు

గజ్వేల్, మార్చి 23, ప్రభాతవార్త:
ప్రజలను మభ్యపెట్టి మోసంచేసేవిధంగా నర్సారెడ్డి పాదయాత్ర చేస్తున్నారని బిఆర్ఎస్ వివిధమండలాలఅధ్యక్షులు బెండె మధు, నవాజ్‌మీరా, నూనె కుమార్‌యాదవ్, జుబేర్‌పాషా, ఊడెం కృష్ణారెడ్డి, రమేష్‌గౌడ్, బొగ్గల చందులువిమర్శించారు. ఆదివారం గజ్వేల్‌పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చినహామీలను అమలుచేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. వంటేరు ప్రతాప్‌రెడ్డిపై లేనిపోని ఆరోపణలుచేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రతాప్‌రెడ్డిపై విమర్శలు మానుకొని ప్రజలకు కావాల్సిన సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పనుగట్ల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా యువజన అధ్యక్షుడు దేవగనిక నాగరాజు, మాజీ జెడ్‌పిటిసి బొల్లారం ఎల్లయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మర్కంటి కనకయ్య, ఉమర్, నర్సింగరావు, హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కదిలే ఆసుపత్రికి కష్టమొచ్చింది..

పాతబడిపోయిన అంబులెన్స్

నారాయణ ఖేడ్, మార్చి 23, ప్రభాతవార్త:
అత్యవసరసమయంలో రోగులప్రాణాలు రక్షించ డానికి నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ కుయ్.. కుయ్.. కుయ్ అంటూ శబ్దం చేస్తూ ఆస్పత్రుల్లో చేర్చి వారి ప్రాణాలు నిలిపే అంబులెన్స్‌కు (కదిలే ఆసుపత్రి) ఇప్పుడు పాతబడిన కష్టం వచ్చింది. అసలే మారుమూల వెనుకబడిన ప్రాంతమైన నారాయణఖేడ్‌కు నూతనవాహ నంలేక, ప్రస్తుతం పాతవాహ నమే నడపడంతో రోగులు చాలా ఇబ్బంది పడుతున్నారు. పాత 108 అంబులెన్స్ ఇప్పటి వరకు 3.85లక్షలవేల కిలోమీటర్లవరకు తిరిగింది. కనీస సౌకర్యాలు లేక రోగులు అనేక ఇబ్బందులు పడు తున్నారు. నారాయణఖేడ్‌లోని వంద పడకల పెద్ద ఆసుపత్రికి ఒకటే అంబులెన్స్ ఉండడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడు తున్నారు. ఇద్దరుసిబ్బంది ఉండ గా వారికి ఉండడానికి సైతం భవనంలేక ఇబ్బంది పడుతు న్నారు. నారాయణఖేడ్ పట్టణం నుండి ప్రతినెల 50నుంచి 60 వరకు కేసులను సంగారెడ్డి ఆసు పత్రికి తీసుకెళ్తున్నారు. రోగుల ను తరలించే వాహనం కండిష న్‌లో ఉండాల్సి ఉన్నా సరైనఫిట్ నెస్‌లేక రోగుల వెంట వస్తున్న బంధువులు అనేక ఇబ్బందులు పడాల్సి న పరిస్థితి ఏర్పడుతుందని అసహనం వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వాలు మారినా, అధికారులు మారినా నారాయణఖేడ్‌పై ఆనాటినుండి ఈనాటివరకూ చిన్నచూపు చూడడం ఎంతవరకు సమంజసమని పలువురు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి నారాయణఖేడ్‌కు ప్రత్యేక అంబులెన్స్, భవనం, అధునాతనఆంబులెన